విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
ఆదివారం 27 జూలై 2025



# బాబు షూరిటీ - మోసం గ్యారంటీ పై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన వై. విశ్వేశ్వర్ రెడ్డి

కూడేరు జూలై 26 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలో భగవతి ఫంక్షన్ హాల్ నందు ఉరవకొండ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేరకు "బాబు బ్యూటీ- మోసం గ్యారంటీ" పై శనివారం రోజున ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలకు చేస్తున్నటువంటి మోసాన్ని ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని అలాగే చంద్రబాబు మాసాలపై గ్రామస్థాయి నుండి ప్రజలను చైతన్య పరిచే దిశగా కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన 100 హామీలతో ప్రజలను నమ్మించి గద్దెనెక్కిన చంద్రబాబు పదవిని చేపట్టి దాదాపు 15 నెలలు అవుతున్న కూటమి మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో ప్రజల్లో అప్పుడే వ్యతిరేకత మొదలైందని ఆయన అన్నారు. బాబు చేస్తున్న మోసాలు అబద్ధాలపై వైఎస్ఆర్ కార్యకర్త, అనుబంధ సంఘం నాయకులు వైఎస్ఆర్ సీపీ శ్రేణులతో కలిసి గ్రామస్థాయి లో పెద్ద ఎత్తున విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై కుటమి ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయిలో ఇల్లు ఇల్లు తిరుగుతూ వివరించే కార్యక్రమం చేపట్టాలని ఆయన అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలలోనే దాదాపు 2 లక్షల కోట్ల అప్పు చేయడం జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణం కోసం 2014లో దాదాపు 33 వేల ఎకరాలను సేకరించడం జరిగిందిని అమరావతిలో నిరుపేదల భూముల ను ఖాళీ చేయాలని రైతులను భయపెట్టి తక్కువ ధరకు భూములను విక్రయించి సొమ్ము చేసుకోవడం జరిగిందిని నేడు కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో మరి రాజధాని అమరావతి పేరిట అదనంగా 44 వేల ఎకరాలు కావాలని చెప్పి నిరుపేద రైతుల భూములు లాక్కొనే ప్రయత్నం చేస్తూ మరొకసారి ప్రజలకు, రైతులకు బాబు మోసం గ్యారెంటీగా చేసే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకంతో రైతుల అన్యాయం చేశారని దాదాపు




మే నెలలో జమ చేయాల్సిన సుఖీభవ డబ్బులు ఇంతవరకు రైతులకు జమ చేసిన పాపాన పోలేదని ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇస్తామని చెప్పి ఇంతవరకు మహిళలకు జమ చేయలేదని ఇలా అన్ని అబద్ధపు మాటలతో ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి వ్యాఖ్యానించారు. ఇలా ప్రతిసారి చెప్పిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు పనిని అందుకే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని చేపడతామని వై విశ్వేశ్వర రెడ్డి అన్నారు. సమావేశపు అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ,మండల,నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలలో నియమింపబడిన వారికి నియామక పత్రాలు కూడా వై.విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మిగతా స్థాయి గ్రామీణ సాయి నియామక పత్రాలు కూడా త్వరలోనే పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి కూడేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ఎంపీపీ వైస్ ఎంపీపీలు సర్పంచ్ లు. ఎంపీటీసీ లు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఇద్దరు గంజా అమ్ముచున్న వ్యక్తుల అరెస్టు ఒక కేజీ గంజా స్వాధీనం



ముద్దాయిల వివరాలు :-

1. కటిక మహమ్మద్ సాజిద్ అలియాస్ సాదిక్, వయస్సు.22 సం.లు, తండ్రి పేరు.కటిక సుభాహన్, మరువకొమ్మ కాలనీ, అనంతపురము టౌన్.
2. వనం శివచరణ్ అలియాస్ ట్యాటూ చరణ్, వయస్సు.22 సం.లు, తండ్రి పేరు. వనం నగేష్, స్థిర నివాసం. ముద్దనూరు రోడ్, పులివెందుల గ్రామం మండలం, కడప జిల్లా, ప్రస్తుత నివాసం. ఉమానగర్,

అనంతపురము టౌన్ నందు ఇటీవల కాలములో యువత, విధ్యార్థులు గంజా త్రాగుడుకు బానిసై చెడు వ్యవసానలకు గురై జీవితము దారి తప్పుతున్న క్రమములో అనంతపురము జిల్లా ఎస్.పి. శ్రీ పి. జగదీష్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, అనంతపురము అర్బన్ సబ్-డివిజినల్ పోలీసు అధికారి శ్రీ వి. శ్రీనివాస రావు ప్రత్యేక పర్యవేక్షణలో, అనంతపురము ఒకటావా టౌన్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ డీ..శ్రీనివాస్ గారు అనంతపురము టౌన్ లో జరుగుతున్న గంజాయి వ్యాపార మూలాల గురించి పెట్టిన నిఘాలో భాగంగా గంజాయి అమ్ముచున్న కటిక మహమ్మద్ సాజిద్ ఏ సాదిక్, వనం శివచరణ్ ఏ ట్యాటూ చరణ్ లను, అనంతపురము టౌన్, భైరవనగర్ సర్కిల్, ఆర్.టి.ఓ. ఆఫీసు ప్రక్కన, ఈ దినం అనగా 26.07.2025వ తేదీన ఉదయం 11.00 గంటలకు అరెస్టు చేసి, వారి వద్ద నుండి ఒక కేజీ గంజా స్వాధీనం చేసుకోవడమైనది. గంజా అమ్ముతూ, యువత, విధ్యార్థులు గంజా త్రాగుడుకు బానిసై చెడు వ్యవసానలకు గురి చేసే వ్యక్తులను వదిలేది లేదు అని, అలాంటి వారిపైన చట్టపరమైన చర్యలకు వెనకడబోము అని తెలిపిన ఒకటవ పట్టణ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ యాదవ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ దేవలాపురం శ్రీనివాస్ పాలుగోన్నారు.

# కలగళ్ల అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి పెద్దన్న విరాళం

కూడేరు, జూలై 26 (అనంతప్రభ)

కూడేరు మండల పరిధిలోని కలగళ్ల గ్రామంలో దళిత ప్రజలు యువకులు అంబేద్కర్ విగ్రహ నిర్మాణం చేస్తున్నందున నిర్మాణం కొరకు తన వంతు విరాళంగ 5000 రూపాయలను వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఓ.పెద్దన్న కార్యనిర్వాహకులకు శనివారం నగదును అందజేశారు. ఈ సందర్భంగా

పెద్దన్న మాట్లాడుతూ దళిత యువకులు దళిత ప్రజలు అంబేద్కర్ గారి జీవిత చరిత్ర గురించి రాజ్యాంగము గురించి తెలుసుకోవలని అంబేద్కర్ గారి విగ్రహాలు పెట్టడం వారిలో చైతన్యానికి స్ఫూర్తినిస్తుందని అన్నారు. కలగళ్ల దళిత యువకులను ఆదర్శంగా తీసుకొని. ప్రతి గ్రామంలోనూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయుట కొరకు యువకులు, ప్రభుత్వ అధికారులు దళిత సోదరీ సోదరీమణులు. అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయుట కొరకు ముందుకు రావాలని ఆయన దళిత నాయకులకు సూచించారు. మును ముందు కూడ ఇలాగే ఐకమత్యంతో ముందుకు పోవాలని భవిష్యత్తులో ప్రతి ఒక్క దళిత పిల్లలు చదువుకొని ముందుకెళ్లాలని,అంబేద్కర్ గారి రచించిన రాజ్యాంగం గురించి ఆయన ఏ విధంగ కష్టపడ్డాడు,ఆయన ఏ విధమైనటువంటి ఇబ్బందులు కష్టనష్టాలు అవమానాలకు ఎన్నో ఇబ్బందులు పడ్డాడు, వీటన్నిటినీ కూడ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అంబేద్కర్ గారిని స్ఫూర్తిగ తీసుకొని ముందుకెళ్లాలని దళిత ప్రజలకు దళిత యువకులకు విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఓ.పెద్దన్న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలగళ్ల అంబేద్కర్ విగ్రహం కార్యనిర్వాహకులు మాట్లాడుతూ.



ఆర్థికముగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించుటకు ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి మహిళలు యువకులు కాలనీ ప్రజలు, అందరూ కష్టపడి సమాధానంతో, నిర్మిస్తున్నామని. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి విగ్రహాన్ని నిర్మించుటకు వారికి తోచిన విరాళములు అందజేయవలనని వారు దాతులను వేడుకున్నారు. ఎంతోమంది దాతలు ముందుకు వచ్చి కావలసిన సామాగ్రి కావాల్సిన వస్తువులకు దాతలు ముందుకు రావడం జరుగుతుందని. దాదాపు అంబేద్కర్ విగ్రహం నిర్మాణం పూర్తి అయ్యేసరికి పది లక్షల రూపాయలుగా ఖర్చవుతుందని కార్య నిర్వాహకులు అంచనా తెలియజేశారు.ఈకార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఓ.పెద్దన్నతో పాటు కలగళ్ల పెన్న ఓబులేసు, కలగల ఆంజనేయులు, నరసింహులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ముద్దలాపురం ఆదినారాయణ, విహెచ్పిఎస్ కలగళ్ల ముత్యాలు , కొత్త మాదిగ వన్నూరప్ప, సిద్ధప్ప,జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

రాప్తాడు, జూలై 26 (అనంతప్రభ)

రాప్తాడు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు నియోజకవర్గ రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె రైతులనుద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను ఆపద కాలంలో ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఇది రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుంచి ఆర్థిక రక్షణ కల్పించే కేంద్ర ప్రభుత్వ కీలక పథకమన్నారు. ఈ పథకం ద్వారా.. తుపాను, కరవు, అకాల వర్షాలు, వరదల వంటి సహజ విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందుతుందన్నారు. బీమా సంస్థలు నష్టాన్ని అంచనా వేసి, రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా 25 శాతం మొత్తాన్ని జమ చేసాయి. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలో సాగవుతున్న వరి, మొక్కజొన్న, కందులు, రాగులు, ఆముదం పంటలకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఈ పంటలకు కేవలం వంద నుంచి 2వందలు మాత్రమే ప్రీమియం ఉంటుందన్నారు. అయితే మీరు ఏ పంట వేశారన్నది స్థానికంగా వ్యవసాయ అధికారులతో ధృవీకరణ పత్రాన్ని తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బీమా దరఖాస్తు కోసం రైతులు



తమకు దగ్గర్లో ఉన్న బ్యాంకు బ్రాంచ్‌కి వెళ్లి చేయించుకోవచ్చని.. లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు లేదా కామన్ సర్వీస్ సెంటర్స్ లేదా మీసేవకు వెళ్లి దరఖాస్తు చేయించుకోవచ్చన్నారు. ఇందుకోసం భూమి యాజమాన్య రికార్డులు, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ కాపీ, పంట విత్తన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. జులై 31వరకు మాత్రమే ఈ పథకం దరఖాస్తుకు అవకాశం ఉందన్నారు. మరో నాలుగు రోజులు మాత్రమే గడువు ఉందని.. రైతులు త్వరగా ప్రీమియం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పంట ధృవీకరణ పత్రాన్ని అందించడంలో వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేకంగా చొరవ చూపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు

# ఓ వైపు పేదరిక నిర్మూలన.. ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి

ధర్మవరం, జూలై 26 (అనంతప్రభ)

రాప్తాడు నియోజకవర్గంలో ఓ వైపు పేదరిక నిర్మూలన చేస్తూ.. ఇంకోవైపు నియోజకవర్గ అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యంగా పని చేద్దామని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో పీ4, రాప్తాడు నియోజకవర్గం స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ రామమోహన్, ఆర్డీఓ మహేష్ తో పాటు నియోజకవర్గ ఎంపీడీఓలు, ఎమ్ఆర్ఓలు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఇందులో అత్యంత ప్రాధాన్యతగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పేరూరు రిజర్వాయర్ వరకు 54 కి.మీ.ల సాగునీటి కాలువ, సోమరవాండ్ల పల్లి రిజర్వాయర్ నిర్మాణం ముఖ్యమైందన్నారు. గత ప్రభుత్వంలో ఇది పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల పరిధిలో 1011.08 ఎకరాల భూమిని సేకరించగా ఇందులో కేవలం 95.16 ఎకరాలకు 5.20 కోట్ల రూపాయలు రైతులకు అందిందని.. మిగిలిన 915.92 ఎకరాలకు నేటి ధరల ప్రకారం చెల్లించాల్సి ఉందన్నారు. చెన్నేకొత్తపల్లి, పులేటిపల్లి, నాగసముద్రం గ్రామాల

మధ్యలో రైతులకు చెందిన, ఎలాంటి పంటలు సాగు చేయని సుమారు 4 వేల ఎకరాల బీడు భూములున్నాయని.. ఈ భూముల్లో హార్టీకల్చర్

హబ్ లేక సోలార్ హబ్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కనగానపల్లి మండలంలో సోలార్ మరియు పవన విద్యుత్ పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కనగానపల్లి మండలం, దాదులూరు గ్రామం, జాతీయ రహదారి సమీపంలో సుమారు వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని.. వాటిలో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు.




గోరుచిక్కుడు పరిశ్రమకోసం నిర్మించిన నిర్మాణాలను ఉపయోగంలోకి తేవాలని, రామగిరి బంగారు గనులను తెరిపించి స్థానికులకు ఉపాధి కల్పించడం, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలో నెలకొన్న తీవ్ర త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఒక ప్రత్యేక త్రాగునీటి పథకాన్ని మంజూరు చేయాల్సి ఉందన్నారు. రాప్తాడు ఆటో నగర్ నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని, పండమేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని, నడిమివంక రక్షణ గోడ నిర్మించేలా, రైతులకు, చేతి వృత్తుల వారికి ఉపయోగపడేలా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికలను వివరించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శులను గుర్తించాల్సి ఉందన్నారు. నియోజకవర్గానికి చెందిన చాలా మంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని అలాంటి వారికి కార్యక్రమాన్ని వివరించి.. పేద కుటుంబాల ఉన్నతి కోసం పని చేయాలని ఎమ్మెల్యే సునీత సూచించారు

# దిగజారుడు రాజకీయాలు చేస్తున్న కూటమి నేతలు ఫ్లెక్సీ లపై కూడా రాజకీయమేనా

అనంతపురం, జూలై 26 (అనంతప్రభ)

నగరంలో కూటమి నేతలు పోలీసులను అడ్డుపెట్టుకుని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.నగరంలో రాష్ట్ర మైనార్టీ విభాగం సెక్రటరీ తబ్రేజ్ జన్మదినం సందర్భంగా ఆయన సన్నిహితులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు.విషయం తెలుసుకున్న మేయర్ మహమ్మద్ వసీం వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగర పాలక సంస్థ నుండి అన్ని అనుమతులు తీసుకుని మైనార్టీ యువజన విభాగం నాయకుని స్నేహితులు ఆప్యాయంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. అన్ని అనుమతులు ఇచ్చిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూటమి నేతల ఒత్తిడితో కొన్ని తొలగిస్తే పోలీసులు కూడా ప్రొసీడింగ్ కాఫీ చూపించమంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకుండా అడ్డుకున్నారన్నారు.పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని,అందరికి సమ న్యాయం చేయాలని సూచించారు. కిందిస్థాయిలో కొందరు అధికారులు అధికార పార్టీ నేతలు చెప్పినట్లు నడుచుకుంటున్న తీరుపై జిల్లా ఎస్పీ కూడా



దృష్టి సారించాలన్నారు.గతంలో ఎందరో నగరంలో ఎమ్మెల్యేలుగా పని చేశారని గతంలో ఎన్నడూ లేని రీతిలో గత 13 నెలలుగా నగరంలో దిగజారుడు రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు.. ఫ్లెక్సీలకు కూడా భయపడుతున్నారు అంటే ఎంత అభద్రతా భావంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధి ఉన్నారో గమనించవచ్చునన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో స్వేచ్ఛయుత వాతావరణం నగరంలో ఉండేదని ప్రజలు కూడా అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో బుద్ధిచెపుతారని ఆయన హెచ్చరించారు.మేయర్ వెంట కార్పొరేటర్ కమల్ భూషణ్, మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకురాలు ఖమర్ తాజ్,నాయకులు షకీల్ ,దాదు,ఆధామ్, ఫరూక్,ఇనయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పల్లకి సేవ



ఉరవకొండ, జూలై 26 (అనంత ప్రభ)
జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం పల్లకి సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సాకే రమేష్ బాబు, అర్చకులు ద్వారకనాథ శాస్త్రి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ విజయ దినోత్సవం



ఉరవకొండ, జూలై 26 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలోని లైన్స్ క్లబ్ లో కార్గిల్ విజయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్గిల్ విజయ్ దివాస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రతి ఏడాది జూలై 26న జరుపుకునే ఈ దినోత్సవం మనోధైర్యానికి గుర్తుగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులు బాలచంద్ర, నూర్ అహ్మద్, సప్తగిరి మల్లి, సత్యం, తదితరులు పాల్గొన్నారు

## మట్కా రాయుళ్ల అరెస్ట్



ఉరవకొండ, జూలై 26 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో మటక స్థావరాలపై పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి గవ్విమట్టం ప్రాంతంలో ముగ్గురిని పట్టుకొని వారి వద్ద రూ32 వేల 500 స్వాధీనం చేసుకున్నామని సీఐ మహానంది తెలిపారు. మట్కా బీటర్ లవద్ద నుంచి మట్కా చీటీలు, పెన్నులు, కీప్యాడ్, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు.

## నేర రహిత జిల్లాగా మార్చడమే ధ్యేయం..



పుట్టపర్తి, జూలై 26 (అనంత ప్రభ)
జిల్లాలో నేరాల నియంత్రణకు ఏడాదికాలంగా ప్రత్యేక ప్రణాళికతో పటిష్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా 41శాతం క్రైమ్ రేటు తగ్గిన ఏడు జిల్లాల్లో సత్యసాయి జిల్లా కూడా చోటు దక్కిందని పేర్కొన్నారు. ప్రధానంగా హత్యలు, హత్యాయత్నాల సంఖ్య 36 శాతం తగ్గుముఖం పట్టిందన్నారు.
అయితే జిల్లా వ్యాప్తంగా మహిళలు, చిన్నారులపై పెరిగిన నేరాల సంఖ్యను తగ్గించేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామన్నారు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ను నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు. పోక్సో కేసుల్లో కీలకమైన అంశాలపై సమావేశంలో చర్చించామన్నారు. రోడ్డు ప్రమాదాలు, వైట్ కాలర్ నేరాలు మొదలైనవి కూడా 7 శాతం చాలా వరకు తక్కువ ముఖం పట్టాయన్నారు. సివిల్ రైట్స్ డే, కమ్యూనిటీ పోలీసింగ్, శక్తి యాప్ మొదలైన అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని జిల్లా ఎస్పీ గారి తెలిపారు.జిల్లాలో నేరాల నియంత్రణకు ఏడాదికాలంగా ప్రత్యేక ప్రణాళికతో పటిష్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు. రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ను నిరంతర ప్రక్రియగా చేపట్టామన్నారు

## ఎస్పీ ని కలిసిన ఏ. పి. జె. ఎస్. ఏ. నాయకులు



పుట్టపర్తి, జూలై 26 (అనంత ప్రభ)
సత్య సాయి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు జిల్లా ఎస్పీ. వి. రత్నను మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా కేంద్రం లోని సాయి ఆరామం లో కలిసి క్రీడ పోటీలు నిర్వహణకు గుర్తుగా మొమెంటు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఓబుళంపల్లి రామకృష్ణ, పుటపర్తి నియోజకవర్గం అధ్యక్షులు చాపిరెడ్డి హరీ ప్రసాద్, గౌరవ అధ్యక్షులు సివిఆర్ సూరి,, ప్రధాన కార్యదర్శి డి. కేశవయ్య, ధర్మవరం నియోజకవర్గం నాయకులు మేడాపురం కేశవ,కనుముక్కల చిరంజీవి ,అనంతశిఖరి మురళి కృష్ణ, ఉపాధ్యక్షులు షేక్షావలి ప్రచార కార్యదర్శి నూర్ భాషా కోశాధికారిఎన్ ఎన్ నరసింహులు, కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు గూడా శ్రీనివాసులు,గంగాధర్, అంజిప్రసాద్, షేక్ గౌస్ బాషా,నాగరాజు,మహేష్, అంజి,మహేష్,, తదితరులు కలిసిన వారి లో ఉన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల ఉద్యోగులతో కలుపుకొని ఆటవిడుపుగా ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా అన్ని శాఖల ఉద్యోగులు వృత్తిరీత్యా బిజీబిజీగా గడపడమే కాకుండా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అందుకోసం క్రీడ పోటీలు నిర్వహించడం మా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశ్యంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో పోలీస్ అధికారులు కూడా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎస్పీ వి. రత్న ని వారు కోరారు. ఇందుకు ఎస్పీ సానుకూలంగా స్పందించి పోలీస్ శాఖ నుంచి ఖచ్చితంగ క్రీడల్లో పాల్గొంటామని హామీ ఇచ్చారు

## త్వరలోనే పార్టీ నూతన కమిటీలను ప్రకటిస్తాం
## అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రకటన



అనంతపురం, జూలై 26 (అనంతప్రభ)
అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలను త్వరలోనే ప్రకటిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. పార్టీ అనుబంధ కమిటీలు, నగర కమిటీల ఎంపిక పై అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ సంస్థగత ఎన్నికల పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, అనంతపురం నియోజకవర్గ టిడిపి పార్టీ అబ్జర్వర్ లక్ష్మీనారాయణ, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఇప్పటికే కొన్నింటిపై నిర్ణయం తీసుకున్నప్పటికీ కొన్ని చోట్ల ఎక్కువ మంది పోటీ ఉన్నారు. గత ఐదేళ్లుగా పార్టీ కోసం ఎవరెవరు కష్టపడ్డారు గత ఎన్నికల్లో ఎవరు పని చేశారు.. పార్టీ సభ్యత్వ నమోదు, ప్రస్తుతం సుపరిపాలన కార్యక్రమంలో ఎవరెవరు యాక్టీవ్ గా పాల్గొంటున్నారు వంటి అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు ఉంటాయన్నారు. ఇందులో తన గెలుపు కోసం పని చేసినా పని చేయకపోయినా.. గత ఐదేళ్లలో పార్టీ కోసం పని చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అలాగే ఇటీవల పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో ఎలా పని చేశారన్నది కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియ తుదిదశకు వచ్చిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు.

## విద్య,ఆరోగ్య అభివృద్ధికి అంగన్వాడీ పిలుస్తుంది - ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి



ఉరవకొండ, జూలై 26 (అనంత ప్రభ)
చిన్నారులను విద్య ఆరోగ్య అభివృద్ధికి అంగన్వాడీ పిలుస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని ఉరవకొండ ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి బాలలు భావి భారత పౌరులుగా భావించి నర్సరీ, ఎల్కేజీ,యూకేజీ విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు అంగన్వాడి సెంటర్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి విద్యతో పాటు ఆరోగ్య అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అంగన్వాడి సెంటర్లలో ప్రీస్కూల్ విద్యార్థులకు ఆటపాటల ద్వారా ఏ విధంగా విద్యాబోధన చేస్తున్నది తల్లిదండ్రులకు వివరిస్తూ చిన్నారులు నేర్చుకున్న ఆటపాటలను వారి ఎదుట ప్రీ స్కూల్ విద్యార్థులతో చేయించారు. చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను నేర్పించడంతో మానసిక ఎదుగుదల, దృఢత్వంతో పాటు ఆరోగ్యవంతంగా తయారై భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించే విధంగా ఎదుగుతారని సూచించారు. గుణాత్మకమైన విద్యను అందించడంతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అపర్ణ,అంగన్వాడీ వర్కర్లు రామాంజనమ్మ, ఈశ్వరి దేవి, శ్రీదేవి, ఆయాలు,గ్రామస్తులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ మంజూరు చేయండి



ఉరవకొండ, జూలై 26 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం కోనాపురం గ్రామం ఏపీ కౌలు రైతు సంఘం సమావేశానికి వెంకటేష్ అధ్యక్షత శనివారం జరిగింది .ఈ సమావేశం ఉద్దేశించి సంఘం నాయకులు మాట్లాడుతూ పెన్నోబలం దేవాలయ భూములు కౌలు రైతులకు సాగు చేస్తున్నారు, వారికి ప్రభుత్వం నుండి సి సి ఆర్ సి కార్డు ఉన్న కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ రూ 20,000 రూపాయలు ,ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ కౌలు రైతులు కూడా ఇవ్వాలి కౌలు రైతు పంట సాగు చేసుకున్న వారికి ఈ క్రాఫ్ట్ నమోదు చేయాలి పంట రుణాలు బ్యాంకు నుండి ఇవ్వాలి ,ఎరువులు పురుగు మందులు విత్తనాలు సి సి ఆర్ సి కార్డు ఇవ్వాలి పెన్నోబలం దేవాలయ భూములు కౌలు రైతులకు భూములు సాగు చేసుకున్న వారికి అడంగాల్లో రాస్తా గుట్టలో వంకలు చూపిస్తున్నావి భూములను ప్రభుత్వమే సర్వే చేసి సాగు చేసుకున్న వారికి కౌలు రైతు సిసిఆర్స్ కార్డు సరిచేసి ఇవ్వాలని కోనాపురం గ్రామంలో కౌలు రైతు సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడు బ్రహ్మయ్య ,కార్యదర్శి సురేష్ సహాయ కార్యదర్శి ఉమాపతి, కోశాధికారి నారాయణ, హనుమంతు ,
కమిటీ సభ్యులు రాము ,జమ్మన్న వన్నూరు స్వామి ,కృష్ణమూర్తి, హనుమంతు ,శ్రీరాము ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు

## తూనికల కొలతల శాఖ అధికారి విస్తృతంగా దాడులు
### వినియోగదారులకు తక్కువ తూకాలు ఇచ్చిన దుకాణాలపై కేసు లునమోదు, జారిమానాలు




ఉరవకొండ, జూలై 26 (అనంత ప్రభ)
గుంతకల్లు డివిజన్ పరిధిలోని తూనికల కొలతల శాఖ అధికారులు గత వారం రోజులగా విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నారు. డివిజన్ పరిధిలోని ఉరవకొండ, బొమ్మన హాల్, డి, హిరే హాల్, బెలుగుప్ప మండలాల్లోని చౌక ధాన్యపు డిపోలు, కూరగాయలు వ్యాపారస్తులు దుకాణాలు, కిరాని మర్చంట్, బేకరీలు దాడులు నిర్వహించి కొందరిపై కేసులు నమోదు, కొందరిపై జారిమానాలు విధించారు. బెలుగుప్ప మండలంలో శ్రీరంగపురం, హిరే హాల్ మండల కేంద్రంలో చౌక ధాన్యపు డిపోలను తనిఖీ చేసి తూకాలలో తక్కువ ఇస్తూ వినియోగదారులు మోసం చేశారని వారి పైన కేసులను నమోదు చేశారు. బొమ్మల హాల్ మండలం, గోవిందవాడ గ్రామంలోని కిరాని షాపులో ఎలాంటి తయారుచేసిన తేదీ, కంపెనీ పేరు లేకపోవడంతో ఉప్మా రవ్వను సీజ్ చేసి జారిమానా విధించారు. ఉరవకొండ పట్టణంలోని కూరగాయల విక్రయాలు చేసే వ్యాపారస్తులు త్రాసులకు లాక్ అనబడే పిన్నులను తీసేసి తక్కువతూకం వచ్చినట్లు చేసుకున్నారని ,దీన్ని గుర్తించి తూనికల కొలతల శాఖ అధికారి వై జి, శంకర్ సరి చేయడం జరిగింది. డివిజన్ పరిధిలో ఆకస్మిక దాడులు నిర్వహిస్తుండడంతో తూకాల్లో మోసాలు తగ్గుముఖం పట్టినట్లు వినియోగదారులు చర్చించుకుంటున్నారు. వ్యాపార సంస్థలు వినియోగదారులకు తూకంలో మోసం చేస్తే లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం కేసులు నమోదు, జారిమానాలు ఉంటాయని హెచ్చ%ఎ%రికలు జారీ చేశారు. యూకేడి ఫోటో రైట్ అప్.1, బెలుగుప్ప మండలం శ్రీరంగాపురం చౌక ధాన్యపు డిపోలో తక్కువ బియ్యం వేసినట్లు గుర్తించి కేసు నమోదు, 2 డి , హీరేహాల్ మండల కేంద్రంలో చౌక ధాన్యపు డిపోలో కార్డుదారునికి తక్కువ బియ్యం ఇచ్చినందుకు కేసు నమోదు.3, బేకరీలో కేక్ లో తయారీలో తక్కువ ఉన్నందున జరిమానా......
గమనిక. ఇది వార్త కాదు పేడ్ ఆర్టికల్, యాడ్ రూపంలో వద్దన్నారు. మొదటి పేజీలో వేయండి. రూ, 5000 రూ-పాయలు

## దండోరా లక్ష్యం.. నిరుపేదల పక్షం



కూడేరు, జూలై 26 (అనంత ప్రభ)
భారతదేశంలో 78 ఏళ్ల స్వాతంత్రంలో 30 ఏండ్లుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని, ఈ 30 ఏండ్ల కాలంలో దండోరా జెండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ,మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప మాదిగలు అన్నారు. స్థానిక కరుట్లపల్లి ఎస్సీ కాలనీలో ఎమ్మార్పిఎస్ దండోరా జెండాను వారు ఆవిష్కరణ చేశారు. ఎమ్మార్పీఎస్ పట్టణ సదస్సులో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించిన తరువాత, మందకృష్ణ తన పేరు పక్కన మాదిగ అని చేర్చుకున్న తరువాత మాదిగ సమాజానికి ఎనలేని ధైర్యం కలిగిందన్నారు. ఆ ధైర్యంతోనే మాదిగలంతా తమ పేరు పక్కన కులం పేరు చేర్చుకొని ఆత్మ గౌరవాన్ని చాటుకున్నారని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన అందక పోవడం వల్లనే మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారన్నారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30ఏండ్లు రాజీలేని పోరాటం సాగిందని అన్నారు. అలాగే శనివారం రోజున కరుటపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ జిల్లా నాయకులు రాజు, లక్ష్మన్న, కరుట్లపల్లి మాజీ సర్పంచ్ రామాంజనేయులు, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ మాదిగ, కమ్మూరు గణేష్, విహెచ్పిఎస్ కలగళ్ల ముత్యాలు, ఎంఎస్పి సత్యమయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## వై.విశేశ్వర రెడ్డి కి శాలవాను కప్పి కృతజ్ఞతలు తెలిపిన ఇప్పేరు కేశన్న



కూడేరు, జూలై 26 (అనంత ప్రభ)
ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి కూడేరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఇప్పేరు కేశన్నకు మండల సా-ధయిలో యూత్ మండల కన్వీనర్ గా ఇప్పేరు కేశన్న కు పార్టీలో ప్రముఖమైన స్థానాన్ని కల్పించినందు కు ఇప్పేరు కేశన్న శనివారం రోజున మండల కేంద్రంలోని భగవతి ఫంక్షన్ హాల్ నందు ఆయన...మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ వైసిపి సమన్వయకర్త వై. విశ్వేశ-్వర రెడ్డికి శాలవాను కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆత్మకూరు వైసిపి విస్తృత స్థాయి సమావేశం వాయిదా




ఆత్మకూరు , జూలై 26 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ పై వై-యస్ఆర్సీపీ ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిర్వహించాల్సిన విస్తృత-స్థాయి సమావేశం ("రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" )కార్యక్రమమును అనివార్య కారణాల వలన తాత్కాలికంగా రద్దు చేయడమైనదని తెలియజేయడమైనది. కావున వైయస్సార్సీపీ నాయకులు ప్రతి ఒక్కరు గమనించగలరుని తదుపరి వచ్చే వారంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ పై విస్తృత స్థాయి సమావేశపు తేదీని త్వరలోనే తెలియజేస్తామని రాప్తాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది

## వైఎస్ఆర్సిపి రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా బండారి స్వామి



కూడేరు, జూలై 26 (అనంతప్రభ)
రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో యువ నేత ప్రణయ్ రెడ్డి సూచన మేరకు కూడేరు మండల వైఎస్ఆర్సిపి రైతు సంగం ఉపాధ్యక్షుడిగా మరుట్ల మూడవ కాలనీ బండారు ఎర్రి స్వామి ని నియమించడంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరియు మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డికి, యువ నేత ప్రణయ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొలపాలి



కదిరి, జూలై 26 (అనంత ప్రభ)
పట్నం గ్రామపంచాయతీలో ఉన్న శ్రీ రంగనాయక స్వామి చెరువును గ్రామ పంచాయతీ కి అప్పచెప్పాలని, తద్వారా గ్రామంలో శాంతియ-ుత వాతావరణం నెలకొలపాలని అధికారులకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్ఎచ్ఆర్సి) మెంబెర్ విజయభారతి సాయని ఆదేశాలు ఇవ్వడం జరిగినది.
శుక్రవారం కదిరి మండలం, పట్నం గ్రామ పంచాయతీలో ఉన్న శ్రీ రంగనాయక స్వామి చెరువును గతంలో మేడిశెట్టి చంద్రశేఖర్ అనే రైతు తమ రైతులకు జరుగుతున్న అన్యాయం, అధికారుల నిర్లక్ష్యం గురించి (ఎన్హెచ్ఆర్సి )కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ ఫిర్యాదు నేపథ్యంగా ఈ చెరువును పరిశీలించేందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్ఎచ్ఆర్సి) మెంబెర్ అయిన విజయభారతి సాయని రావడం జరిగింది.

ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్డిఓ, ఎమ్మార్వో, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, మత్స్య శాఖ, పోలీస్ శాఖ అధికారుల తో అన్ని విషయాలు చర్చించి, వారికి ఈ సమస్యను అతి త్వరలో పరిష్కరించాలని మరియు ఈ చెరువును గ్రామ పంచాయతీ కి అప్పచెప్పాలని తద్వారా గ్రామంలో శాంతియుత వాతావరణం నెలకొలపాలని అధికారులకు ఆమె ఆదేశాలు ఇవ్వడం జరిగినది.
ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో ఎస్ ఎస్ వి శర్మ, తహశీల్దార్ మురళీకృష్ణ, ఎంపిడిఓ, ఎ.ఇ.ఇరిగేషన్, ఎ.డి.ఫిషరీష్ హాజరయ్యారు







## ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలొ తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సం-"యపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆలివ్ లడ్డూలు

మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు
తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్
బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం

ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

## క్యాబేజీ తింటే బరువు తగ్గుతారా? ఏ వేళలో తింటే మంచిది?



క్యాబేజీ అంటే చాలా మందికి నచ్చదు. కారణం దాని నుంచి వచ్చే పచ్చి వాసన. కానీ ఇది తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కారకాలని నిరోధించి శుభ్రపరుస్తాయి. బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. జీర్ణవ్యవస్థకి సరిగా ఉండేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీరం కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో క్యాబేజీ ఎలా పని చేస్తుంది?

ఇందులో ఫైబర్, వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్ట(గట్)ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీవక్రియని మెరుగుపరిచి టాక్సిన్స్ ని బయటకి పంపేందుకు సహకరిస్తుంది. దీన్ని పులియబెట్టి తీసుకుంటే ప్రోబయోటిక్స్ ని పెంచుతుంది. ఇది గట్ ఆరోగ్యానికి మంచిది. ఒక కప్పు క్యాబేజీ తీసుకుంటే 33 కేలరీలు అందుతాయి. కొవ్వు అసలు ఉండదు. ఫైబర్ ఎక్కువగా ఉండటం పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది. కొవ్వును రక్తంలో శోషించకుండా బయటకి తీస్తుంది. క్యాబేజీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ కణాల పురోగతిని నిరోధిస్తుంది.

ఎర్ర క్యాబేజీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆంథోసైనిన్లు ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలని కూడా చంపుతుంది. క్యాబేజీలో ఉండే గ్లుటామైన్ అనే అమైనో యాసిడ్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏంజెట్ గా పనిచేస్తుంది. విటమిన్ కె ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి మంచిది. క్యాబేజీలో దాదాపు 20 రకాల ఫ్లేవనాయిడ్లు, 15 ఫినాల్స్ ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. ఇది కార్డియో వాస్కులర్ ప్రమాదాలని తగ్గిస్తుంది. కాల్షియం, పొటాషియం రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి.

ఈ ముప్పు కూడా ఉంటుంది జాగ్రత్త

క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరుగుతుంది. సహజంగా పోషకాలని కోరుకునే మొక్క, బ్యాక్టీరియా, శిలీంధ్రాలు,ఇతర పరాన్నజీవులు ద్వారా సంక్రమణకి గురవుతుంది. అందుకే దీన్ని తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం క్యాబేజీ తీసుకోవడం వాత, పిత్త, కఫాల్లో మార్పులు తీసుకొస్తుంది. క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరగడం వల్ల వాతాన్ని పెంచుతుంది. వాత తీవ్రతని తగ్గించడానికి ఆకుకూరలు మెత్తగా కోసి అందులో వేసుకుని తినొచ్చు. సుగంధ ద్రవ్యాలు, నూనెతో బాగా ఉడికించుకుని తీసుకోవచ్చు. శీతాకాలం, వసంతకాలంలో ఇది పిత్త, కఫ దోషాలని పెంచుతుంది. వాత సమస్య ఉన్న వాళ్ళు దీన్ని తింటే జీర్ణం కావడం కష్టం. వెనిగర్ తో పులియబెట్టి తీసుకుంటే మంచిది. థైరాయిడ్ హార్మోన్ల పనితీరుకి అంతరాయం కలిగిస్తుంది. హైపోథైరాయిడిజం ఉన్న వారు అసలు తినకపోవడమే మంచిది.

ఆరోగ్య ప్రయోజనాలు పొందటం కోసం క్యాబేజీ తక్కువగా తీసుకోవాలి. ఆకుకూరలు తినడం వల్ల పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు అసౌకర్యంగా ఉంటుంది. మితంగా తీసుకోవడం వల్ల వాతం పెరగకుండా ఉంటుంది. పిత్త సీజన్(సెప్టెంబర్-అక్టోబర్), కఫ సీజన్(మార్చి-ఏపిల్). ఈ సమయంలో పచ్చి క్యాబేజీ తీసుకోకుండా వండిన దాన్ని మాత్రమే తినాలి.

## వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్లు ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్

కావాల్సిన పదార్థాలు
కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా

మామిడి పండ్లు గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్లు గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్‌ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.

...............................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము

కావాల్సిన పదార్థాలు
పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా

పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్‌లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

..................

కివీ ఐస్ క్రీమ్

కావాల్సిన పదార్థాలు
కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా

కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.



## పొట్ట క్లీన్ అవ్వాలా? ఇవిగో చిట్కాలు

ఇది చిన్న, పెద్ద ప్రేగులను శుభ్రపరిచే పాత టెక్నిక్. దీన్ని ఖాళీ పొట్టతో ఉదయానే చేయాలి. ఇందుకోసం పది గ్లాసుల గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగేయాలి. ఈ నీటిని తీసుకునేటప్పుడు లోతైన శ్వాస తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నీరు తాగాక సింపుల్‌గా ఉండే యోగసనాలు వేయాలి. ఇలా శారీరక శ్రమ చేయడం వల్ల పేగుల్లో కదలిక ఉంటుంది. పేగుల మూలల్లో ఉన్న వ్యర్థాలు కూడా మలం ద్వారా బయటికి పోతాయి.


పీచు ఆహారం

ఆహారంలో పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మసాలాలు, నూనెలు దట్టించిన ఆహారాన్ని రోజూ తినడం వల్ల పేగుల్లో వ్యర్థాలు చేరుతాయి. పీచు నిండిన కూరగాయలను ఉడికించి తినాలి. అలాగే పండ్లను అధికంగా తీసుకోవాలి. ఇవి కొన్నిరోజుల పాటూ తీసుకోవడం వల్ల పేగులు శుభ్రపడతాయి. ఆ సమయంలో మాంసం, తీపి, కారం, మసాలాలు వేసిన పదార్థాలు తినకూడదు.

హైడ్రేషన్‌జి

వ్యాధులను నయం చేయడానికి నీరు చాలా అవసరం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు తినడానికి 30 నిమిషాల ముందు, భోజనానికి ఒక గంట తర్వాత ఒక గ్లాసు నీరు త్రాగాలి. అలా చేయడం వల్ల పేగు సరైన పనితీరు మెరుగుపడుతుంది. పేగులను డిటాక్స్ చేయాలంటే మజ్జిగ, నిమ్మరసం తాగాలి. ఇది శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తుంది, అదే సమయంలో పెద్ద పేగులను కూడా శుభ్రపరుస్తుంది.

## రోగనిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తప్పనిసరిగా తీసుకోవాల్సిందే



వాతావరణం మారినప్పుడు కొంతమంది వ్యాధుల బారిన పడే అవకాశాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు ఈ సమయంలో త్వరగా ఇన్ఫెక్షన్ బారిన పడతారు. బయటి ఆహారం తినడం వల్ల త్వరగా అనారోగ్యానికి గురవుతారు. వైరల్ ఫీవర్, జలుబు, గొంతు నొప్పి, కడుపు ఇన్ఫెక్షన్, కఫం సమస్య మొదలవుతాయి. ఇంటి నివారణ చిట్కాలతో సింపుల్ గా వీటి నుంచి బయట పడొచ్చు. రోగనిరోధక శక్తిని పెంచుకునేందుకు ఈ మూలికలు చక్కగా పని చేస్తాయి.

అశ్వగంధ

వితనియా సోమ్నిఫెరా అని కూడా పిలుస్తారు. అశ్వగంధ ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే ఒక ప్రసిద్ధ మూలిక. ఇది తరచుగా అడాప్టోజెన్‌గా ఉపయోగించబడుతుంది. ఆరోగ్యాన్ని ఇచ్చే సహజ పదార్థం. వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల వచ్చే వ్యాధుల నుంచి రక్షించే యాంటీ వైరల్ గుణాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. పౌడర్ రూపంలో తీసుకోవచ్చు. కొద్దిగా పంచదారతో పాటు పాలలో అశ్వగంధ పొడి కలుపుకుని తీసుకోవచ్చు. ఉత్తమ ప్రయోజనాలు పొందేందుకు ఈ పాలు రాత్రిపూట తీసుకుంటే మంచిది.

శొంఠి

ఎండిన అల్లం యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్స్ నుంచి మిమ్మల్ని రక్షించడానికి బాగా పని చేస్తుంది. శొంఠి పాలు తాగితే ఎంతటి జలుబు, దగ్గు, కడుపు ఉబ్బరం సమస్య అయినా చిటికెలో తగ్గిపోతుందని నిపుణులు సూచిస్తారు. ఇందులో విటమిన్ ఏ, సోడియం, ఐరన్, మెగ్నీషియం, ఫైబర్, కాల్షియం, జింక్ ఉన్నాయి. రోగనిరోధక వ్యవస్థని బలోపేతం చేస్తుంది. జింజె రోల్స్, షోగోల్స్ అనే సమ్మేళనాలు ఇందులో ఉన్నాయి. %ఎ%యాంటీ మైక్రోబయల్ లక్షణాలని కలిగి ఉంటుంది. వైరస్ లతో పోరాడుతుంది.

అర్జున్ బార్క్

అర్జున్ బెరడుని టెర్మినలియా అర్జున అని కూడా పిలుస్తారు. ఇది ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే అద్భుతమైన మూలిక. అర్జున్ చెట్టు బెరడు శతాబ్దాలుగా ఔషధాల్లో ఉపయోగిస్తున్నారు. ఇందులో కాల్షియం, మెగ్నీషియం, కాపర్, జింక్, పొటాషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవన్నీ రోగనిరోధక శక్తిని పెంచడంలో దోహదపడతాయి. దీన్ని తీసుకుంటే జలుబు, జ్వరం, ఒళ్ళు నొప్పులు వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ లక్షణాలను తగ్గిసా-్తయి.


పసుపుజి

ఎన్నో ఏళ్ల నుంచి పసుపుని ఔషధాల్లో ఉపయోగిస్తున్నారు. భారతీయులు వంటల్లో తప్పనిసరిగా వేసుకుంటారు. పసుపులో కర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. రోగనిరోధక వ్యవస్థని బాలహీనపర్చే కొన్ని రకాల బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడుతోంది. వేడి పాలతో కలిపి పసుపుని తీసుకుంటే జలుబు, గొంతు నొప్పి తగ్గిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

ఈ వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకునేందుకు ప్రయత్నించాలి. శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడం కోసం ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. పుచ్చకాయ, కొబ్బరి నీళ్ళు, చెరుకు రసం వంటి వాటిని తీసుకుంటూ మిమ్మల్ని మీరు హైడ్రేట్ గా ఉంచుకోవాలి.




# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?

కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..


ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేర–ువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పు–రస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉ ంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస–ున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలే–సుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్ట్స్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

వీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ..పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉ ంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీ పురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటికీ.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్ట్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మా–త్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉ ంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభి–ప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com